చదువు
ఈనాడు
హైదరాబాద్
బుధవారం జులై 11, 2018
10
e-mail: edc@eenadu.in

# నోటీస్ బోర్డు

## ప్రభుత్వ ఉద్యోగాలు

### నేషనల్ ఎయిడ్స్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్

పుణెలోని నేషనల్ ఎయిడ్స్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తాత్కాలిక ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**పోస్టులు:** జూనియర్ మెడికల్ ఆఫీసర్, జూనియర్ నర్స్, ప్రాజెక్ట్ టెక్నీషియన్, ప్రాజెక్ట్ టెక్నికల్ ఆఫీసర్, రిసెర్చ్ అసిస్టెంట్. **ఖాళీలు:** 10.

**అర్హత:** ఇంటర్, డీఎంఎల్‌టీ, ఎంబీబీఎస్, డిప్లొమా/ బీఎస్సీ(నర్సింగ్), బీఫార్మసీ ఉత్తీర్ణత, పని అనుభవం.

**ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

**ఆఫ్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 23.07.2018.

**వెబ్‌సైట్:** ww.nari-icmr.res.in

## వాక్ ఇన్ ఇంటర్వ్యూ

### ఎన్ఆర్ఆర్ఐలో ఎస్ఆర్ఎఫ్

కటక్‌లోని జాతీయ వరి పరిశోధనా కేంద్రంలో తాత్కాలిక ప్రాతిపదికన కింది ఖాళీలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ.

**పోస్టు-ఖాళీలు:** సీనియర్ రిసెర్చ్ ఫెలో- 03, గ్రాడ్యుయేట్ అసిస్టెంట్- 02, ల్యాబ్ అసిస్టెంట్- 02, ఫీల్డ్ అసిస్టెంట్- 01, ఫీల్డ్ ఆపరేటర్- 01.

**అర్హత:** పదోతరగతి, ఇంటర్, సంబంధిత విభాగంలో బీఎస్సీ, ఎంఎస్సీ ఉత్తీర్ణత, పని అనుభవం.

**వయసు:** పురుషులకు 35, మహిళలకు 40 ఏళ్లు మించకూడదు.

**ఇంటర్వ్యూ తేదీలు:** జులై 20, 21, 24, 25.

**వేదిక:** ఎన్ఆర్ఆర్ఐ, కటక్, ఒడిశా.

**వెబ్‌సైట్:** www.crri.nic.in

## ప్రవేశాలు

### ఎన్ఐఈఎల్ఐటీ, ఔరంగాబాద్

ఔరంగాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కింది ప్రోగ్రాముల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

**ప్రోగ్రాం-సీట్లు:** ఎంటెక్ (ఎలక్ట్రానిక్స్ డిజైన్ అండ్ టెక్నాలజీ)- 49, బీటెక్ (ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ ఇంజినీరింగ్)- 60, డిప్లొమా (ఎలక్ట్రానిక్స్ ప్రొడక్షన్ అండ్ మెయింటినెన్స్)- 60.

**అర్హత:** మెట్రిక్యులేషన్, ఐటీఐ, పన్నెండో తరగతి, బీఈ/ బీటెక్ ఉత్తీర్ణత. **రిజిస్ట్రేషన్ చివరితేది:** 14.07.2018

**వెబ్‌సైట్:** www.nielit.gov.in

### వెటర్నరీ పాలిటెక్నిక్‌లలో డిప్లొమా

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం అనుబంధ పాలిటెక్నిక్‌లలో డిప్లొమా కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు.

**డిప్లొమా కోర్సులు-సీట్లు:** పశు సంవర్ధకం - 360, మత్స్య శాస్త్రం- 79, డెయిరీ ప్రాసెసింగ్- 50.

**అర్హత:** పదోతరగతి ఉత్తీర్ణత. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారై, పదేళ్ల పాఠశాల విద్యలో కనీసం 4 సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాల్లో చదివి ఉండాలి. **వయసు:** 15 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** విద్యార్హత మార్కుల ఆధారంగా.

**ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 24.07.2018.

**వెబ్‌సైట్:** www.svvu.edu.in

### ఏపీ ఎల్‌పీసెట్-2018

ఏపీలోని వివిధ ప్రభుత్వ/ ప్రైవేటు పండిట్ ట్రైనింగ్ కళాశాలల్లో తెలుగు/ హిందీ పండిట్ ట్రైనింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఆంధ్రప్రదేశ్ లాంగ్వేజీ పండిట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఎల్‌పీసెట్)-2018 ప్రకటన విడుదలైంది.

**అర్హత:** సంబంధిత సబ్జెక్టులో బీఏ/ బీఏ (ఓరియంటల్ లాంగ్వేజ్)/ బ్యాచిలర్ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజ్/ ఎంఏ ఉత్తీర్ణత.

**వయసు:** 19 ఏళ్లు తగ్గకూడదు.

**ఎంపిక:** ప్రవేశపరీక్ష ఆధారంగా.

**పరీక్ష తేదీ:** 31.07.2018.

**ఆన్‌లైన్ దరఖాస్తు చివరితేది:** 15.07.2018. **వెబ్‌సైట్:** https://lpcet.apcfss.in/

మరిన్ని నోటిఫికేషన్ల కోసం **www.eenadupratibha.net** చూడవచ్చు

---



## కెరియర్ గైడెన్స్

**మనోజ్‌కు వైవిధ్యం అంటే ఎంతో ఇష్టం. తినే ఆహారంలోనూ కొత్త రుచుల కోసం చూస్తుంటాడు. అదే విధంగా సంప్రదాయ కోర్సులకు సంబంధం లేని విభిన్నమైన కోర్సు చదవాలని ఆశించాడు. తన అభిరుచికి తగినట్లు మంచి విద్యాసంస్థలో ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులో చేరి, వరసగా డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తిచేశాడు. వేగంగా వృద్ధి చెందుతున్న ఈ రంగంలో అవకాశాలు ఎక్కువ ఉండటం, ఆసక్తితో తాను నేర్చుకున్న నైపుణ్యాల మూలంగా సులువుగానే అతడికి కొలువు దొరికింది!**

ఆహార తయారీ రంగంలో భారీస్థాయిలో ఉద్యోగాలు వస్తున్నాయి. గత నాలుగేళ్లలో దీనిలో 3.85 లక్షల కొలువుల కల్పన జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి మరో 4 లక్షల కొత్త ఉద్యోగాలు లభిస్తాయని కేంద్రమంత్రి హర్‌సిమ్రత్ కౌర్ చేసిన ప్రకటన ఈ రంగంలో కెరియర్‌ను ఎంచుకున్నవారికి ఉత్సాహం కల్గించేదే! ప్రభుత్వం ప్రత్యేకంగా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ని స్థాపించి ఈ ఫుడ్ ప్రాసెసింగ్ రంగాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చబోతోంది. ఈ నేపథ్యంలో దీనిలో కెరియర్ అవకాశాల గురించి తెలుసుకుందాం!

# ఆహార తయారీలో... కొలువులు ఆహా!

ఆధునిక జీవనశైలికి అనుగుణమైన అభిరుచులూ, పెరుగుతున్న ఆహారోత్పత్తి, నిల్వ సామర్థ్యాల కారణంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధి చెందుతోంది. ముడిపదార్థాలను ఆహార పదార్థాలుగా మార్చడానికి ఉపయోగించే మెలకువలూ, పద్ధతులూ దీనిలో ఉంటాయి. వేగంగా పరిధిని విస్తరించుకుంటున్న ఈ రంగం సైన్స్, ఇంజినీరింగ్.. ఇలా అన్ని రకాల నేపథ్యాలవారికీ ఉద్యోగావకాశాలను కల్పిస్తోంది. 'భవిష్యత్తులో మొత్తం వ్యవసాయోత్పత్తుల విలువ విపరీతంగా మారనుంది. దేశంలో ఆహారోత్పత్తి.. ప్రధాన పరిశ్రమల్లో ఒకటిగా మారనుంది' అని గత నవంబరులో ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ చేసిన వ్యాఖ్యలు రాబోయే కాలంలోనూ ఈ రంగ ఉజ్వల భవితను సూచిస్తున్నాయి.

వ్యవసాయం నుంచి మాన్యుఫాక్చరింగ్ వరకూ సంబంధం ఉండటంతో ఈ రంగంలో నేరుగా, పరోక్షంగా చాలా ఉద్యోగావకాశాలు ఏర్పడుతున్నాయి. పైగా మనదేశం ఆహారోత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉంది. పెరుగుతున్న ఆరోగ్య స్పృహ కారణంగా రాబోయే సంవత్సరాల్లో ఆరోగ్యకరమైన, ఆధునిక ఆహారోత్పత్తులకూ, వాటిని అందించగల నిపుణులకూ మరింత గిరాకీ పెరిగే అవకాశముంది.



### తెలుగు రాష్ట్రాల్లో..

ఎంసెట్ ర్యాంకు ద్వారా ప్రవేశం కల్పిస్తున్న కొన్ని సంస్థలు..

- ఆచార్య ఎన్‌జీ రంగా యూనివర్సిటీ
- యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ
- ఉస్మానియా యూనివర్సిటీ
- అరోరా టెక్నలాజికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్- హైదరాబాద్
- కాలేజ్ ఆఫ్ ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ- బాపట్ల
- విజ్ఞాన్ యూనివర్సిటీ- గుంటూరు

బీఎస్సీ- ఫుడ్ టెక్నాలజీ కోర్సును అందిస్తున్నవాటిలో కొన్ని..

- ఆదికవి నన్నయ యూనివర్సిటీ- రాజమండ్రి
- ఆంధ్రా లయోలా కాలేజ్- విజయవాడ
- ఆంధ్రా యూనివర్సిటీ అనుబంధ కళాశాలలు
- హోమ్‌సైన్స్ కాలేజ్- హైదరాబాద్
- పయనీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్- హైదరాబాద్.

ఆహార ఉత్పత్తి, రవాణా, నిల్వ, పరిరక్షణ, ప్యాకేజింగ్, క్యానింగ్, ఆధునిక యంత్రాలను ఉపయోగించడం, పరిశోధన మొదలైన ప్రధాన అంశాలను ఈ కోర్సుల్లో నేర్పుతారు. ఆహార పదార్థాలను పరిరక్షించడానికి ఫ్లేవర్లను జోడించడం, కృత్రిమ రంగులను అద్దడం లాంటివి చేస్తున్నారు. ఈ కోర్సులో ఆహార పరిశ్రమలో ఉపయోగించే రసాయనాల పరిజ్ఞానాన్ని అందిస్తారు.

### ఉపాధి అవకాశాలు

రాబోయేకాలంలో దేశంలో ఆహారోత్పత్తి రెట్టింపు అయ్యే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కాబట్టి ఫుడ్ ప్రాసెసింగ్‌లో డిగ్రీ చేసినవారికి ఆదరణ పెరుగుతుంది. వీరికి క్యానింగ్, డెయిరీ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, ఫ్రోజెన్ ఫుడ్/ రెఫ్రిజిరేషన్, థర్మోప్రాసెసింగ్ విభాగాల్లో ఎక్కువగా అవకాశాలుంటాయి. ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్ ప్రాసెసింగ్, ఫిషరీస్, మిల్క్ అండ్ మిల్క్ ప్రొడక్ట్స్, మీట్ అండ్ పౌల్ట్రీ, ఆల్కహాలిక్ బెవరేజెస్, సాఫ్ట్‌డ్రింక్స్, గ్రెయిన్ ప్రాసెసింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని కొన్ని ఉపశాఖలు. ఇవేకాకుండా బేకరీ సంబంధ, చాక్లెట్స్, కోకా ఉత్పత్తులు, సోయా, మినరల్ వాటర్, హై ప్రోటీన్ ఫుడ్స్, సాఫ్ట్ బెవరేజెస్, ఆల్కహాలిక్, నాన్ ఆల్కహాలిక్ ఫ్రూట్ బెవరేజెస్ మొదలైన వాటిల్లోనూ ఉద్యోగావకాశాలుంటాయి.

ఈ రంగంలో ఫ్రెషర్లకూ, అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్‌కూ ఉద్యోగావకాశాలు పుష్కలం. మేనేజర్లు, ఫుడ్ టెక్నాలజిస్ట్స్, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు మంచి అవకాశాలు పొందుతున్నారు. ఈ రంగంలో గ్రాడ్యుయేట్లు ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలు, ఫుడ్ రిసెర్చ్ లేబొరేటరీలు, హాస్పిటల్స్, కేటరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్, రిటైలర్స్, ఫుడ్ హోల్‌సేల్, రెస్టారెంట్లలో కొలువులు పొందొచ్చు. మిల్క్ ప్రొడక్ట్స్, గ్రెయిన్స్, ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్, ఫిషరీస్, కాన్ఫెక్షనరీ, బెవరేజెస్, ప్యాకేజ్‌డ్/ కన్వీనియన్స్ ఫుడ్స్, ప్లాంటేషన్ ప్రొడక్ట్స్, హెల్త్ ఫుడ్స్, సప్లిమెంట్లు వంటి వివిధ విభాగాల్లో ఉద్యోగాలుంటాయి. బాక్టీరియాలజిస్ట్, టాక్సికాలజిస్ట్, ఫుడ్ టెక్నాలజిస్ట్, ఫుడ్ బ్యాచ్ మేకర్, ఫుడ్ కుకింగ్ మెషిన్ ఆపరేటర్స్ అండ్ టెండర్స్, బేకర్స్ పోస్టులకు సంస్థలు వీరిని ఎంచుకుంటాయి.

అనలిటికల్ కెమిస్ట్స్, రిసెర్చ్ సైంటిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఇంజినీర్స్ (మెకానికల్, ఎలక్ట్రికల్, అగ్రికల్చరల్, కెమికల్, సివిల్, ఇండస్ట్రియల్), హోమ్ ఎకనామిస్ట్స్, మేనేజర్స్, అకౌంటెంట్స్‌లకూ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో కొలువులుంటాయి.

**ఎంపిక చేసుకుంటున్న ప్రముఖ సంస్థలు:** డాబర్ ఇండియా, అమూల్, ఎంటీఆర్, ఐటీసీ లిమిటెడ్, ఆగ్రోటెక్ ఫుడ్స్, పార్లే ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, క్యాడ్‌బరీ ఇండియా లిమిటెడ్, నెస్లే ఇండియా, పెప్సికో ఇండియా, బ్రిటానియా ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనీలివర్, గోద్రెజ్ ఇండస్ట్రీస్ మొదలైనవి.

విద్యార్హత, అనుభవం, నైపుణ్యాలను బట్టి జీతభత్యాలు ఆధారపడి ఉంటాయి. ఫ్రెషర్‌గా సంవత్సరానికి రూ.2.5- రూ. 3 లక్షల వరకూ సంపాదించగలుగుతారు. అనుభవమున్నవారికి ఏడాదికి రూ.4 లక్షల నుంచి రూ.5.5 లక్షల వరకు వేతనం లభిస్తుంది.

### ఏయే కోర్సులు?

దీనిలో డిప్లొమా, సర్టిఫికెట్, డిగ్రీ, డాక్టొరల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కళాశాల/ విశ్వవిద్యాలయాన్ని బట్టి కోర్సు కాలవ్యవధి ఒక్కో కోర్సుకు ఒక్కోలా ఉంటుంది.

**సర్టిఫికెట్ కోర్సు:**

- సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ ప్రిజర్వేషన్

**డాక్టొరల్ కోర్సులు:**

- పీహెచ్‌డీ ఇన్ ఫుడ్ టెక్నాలజీ/ బయోటెక్నాలజీ/ ఫుడ్ ప్రిజర్వేషన్

**డిప్లొమా కోర్సులు:**

- డిప్లొమా ఇన్ ఫుడ్ ప్రాసెసింగ్
- డిప్లొమా ఇన్ ఫుడ్ ప్రిజర్వేషన్
- డిప్లొమా ఇన్ ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ టెక్నాలజీ

**బ్యాచిలర్ కోర్సులు (మూడు/ నాలుగేళ్లు):**

- బీఎస్సీ ఇన్ హోమ్‌సైన్స్/ ఫుడ్ టెక్నాలజీ/ ఫుడ్ సైన్స్
- బీటెక్ ఇన్ ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ టెక్నాలజీ

**మాస్టర్ డిగ్రీ (రెండేళ్లు):**

- ఎంఎస్సీ ఇన్ హోంసైన్స్/ ఫుడ్ టెక్నాలజీ/ ఫుడ్ అండ్ న్యూట్రిషన్/ బయోటెక్నాలజీ
- ఎంటెక్ ఇన్ హోంసైన్స్/ ఫుడ్ టెక్నాలజీ/ ఫుడ్ అండ్ న్యూట్రిషన్/ బయోటెక్నాలజీ

### అర్హత, ప్రవేశం

ఫుడ్ ప్రాసెసింగ్‌లో సర్టిఫికెట్ కోర్సు చేయాలనుకునేవారు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాచిలర్ కోర్సులు చేయాలనుకునేవారు 10+2లో సైన్సు గ్రూపులు (ఎంపీసీ/ బైపీసీ) చదివుండాలి. జేఈఈ మెయిన్స్ ద్వారానూ అడ్మిషన్ పొందొచ్చు. ఎంఎస్సీ, ఎంటెక్ చేయాలనుకునేవారు సైన్స్ విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తిచేసుండాలి. ఎంటెక్ చేయాలనుకునేవారు గేట్ రాయాల్సి ఉంటుంది. కొన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలు తమకంటూ ప్రత్యేకమైన ప్రవేశపరీక్షలను నిర్వహిస్తున్నాయి.

ప్రవేశాలు కల్పిస్తున్న ప్రముఖ సంస్థల్లో కొన్ని..

- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖరగ్‌పూర్
- బి.పంత్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ, పట్నాగర్
- రాజస్థాన్ టెక్నికల్ యూనివర్సిటీ, కోటా, రాజస్థాన్
- ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, ఘజియాబాద్, యూపీ
- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐసీటీ), ముంబయి
- ఎంఎస్ యూనివర్సిటీ, వడోదర
- యూనివర్సిటీ ఆఫ్ బాంబే, ముంబయి
- అమిటీ యూనివర్సిటీ- నోయిడా
- సామ్ హిగ్గిన్ బోథమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ టెక్నాలజీ అండ్ సైన్సెస్- అలహాబాద్

---

# పట్టు పెంచుకుంటే హిట్టే!

విజయపథం

**నీట్ ఏటా రెండుసార్లు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంబంధిత షెడ్యూల్ కూడా విడుదలైంది. ఈ నేపథ్యంలో నీట్-2018లో ఆల్ ఇండియా 8వ ర్యాంకు సాధించిన శ్రీకాకుళం విద్యార్థి అంకదాల అనిరుద్‌బాబు అనుభవాలు ప్రస్తుత అభ్యర్థులకు ఉపయోగకరం. సీటు కొట్టడం కష్టమనే భయం నుంచి టాపర్‌గా ఎలా నిలిచాడో అనిరుద్ వివరించాడు. ఎప్పుడు మొదలు పెట్టాలి, ఎలా కొనసాగించాలి, ఏ పొరపాట్లు జరుగుతాయి, ఏవిధంగా అధిగమించాలో తెలియజేస్తున్నాడు. అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌కు పదును పెట్టుకోడానికి ఈ సూచనలను వినియోగించుకోవచ్చు.**

**ఇంటర్మీడియట్ రెండేళ్లలో సాధన ఎలా సాగింది? నీట్ కోసం ఎలాంటి ప్రణాళిక తయారు చేసుకున్నారు?**

మొదటి ఏడాది వరకూ పూర్తిగా ఇంటర్మీడియట్ సబ్జెక్టులపైనే దృష్టిపెట్టాను. రెండో ఏడాది నుంచి నీట్‌కు అనుగుణంగా ప్రణాళికతో సాగాను. ఇంటర్ సబ్జెక్టుకు అనుసంధానంగానే నీట్ పేపర్ కూడా ఉండడంతో అవసరమైనపుడు అధ్యాపకుల సలహాలను తీసుకుంటూ సాధన చేశాను. సబ్జెక్టులపై పట్టు పెంచుకున్నాక నీట్ సిలబస్‌కు అనుగుణంగా చదవడం ప్రారంభించాను.

**సబ్జెక్టుల వారీగా దేనిపై ఎక్కువ దృష్టి పెట్టాలి?**

నీట్‌కు బోటనీ, జువాలజీ కీలకం కావడంతో వాటి కోసమే అధిక సమయం కేటాయించాలి. రోజుకు నాలుగైదు గంటలు బయాలజీకే వెచ్చించా. ఎక్కువ గుర్తుంచుకుని, పరీక్ష సమయంలో జ్ఞాపకం తెచ్చుకోవాలి కనుక.. ఈ రెండు సబ్జెక్టుల్లో పట్టుసాధించడం ద్వారా ఉత్తమ ర్యాంకును సాధించగలిగాను. ఉదయం సమయంలో ఎక్కువగా ఈ రెండే చదివేవాడిని. తర్వాత ఫిజిక్స్‌లో మోడల్స్‌ను వీలైనన్ని ఎక్కువ సాధన చేసేవాడిని. కెమిస్ట్రీలో ఆర్గానిక్‌పై దృష్టి పెట్టాను. ఫిజికల్ కెమిస్ట్రీకి ప్రాధాన్యం ఇచ్చాను.

**నీట్ పరీక్ష కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

సబ్జెక్టుల్లో చేసిన తప్పు మరోసారి చేయకుండా ఉండేలా జాగ్రత్త పడటం ముఖ్యం. ఇంటర్ రెండేళ్లలో తెలియని ప్రశ్నలు అనేవి లేకుండా ఉండేలా సాధన చేశాను. తెలియని ప్రశ్న ఉంటే.. వెంటనే చైతన్య కళాశాలలోని అధ్యాపక బృందం సహాయంతో నివృత్తి చేసుకునేవాడిని. ఇలా.. ముందుకెళ్లడం వల్లే ఫలితం వచ్చింది.

**రోజుకు ఎన్ని గంటల సాధన అవసరం?**

ఉదయం 6 నుంచి 10 గంటల మధ్యలో చదివే సమయం నాకు అత్యంత కీలకంగా ఉండేది. తర్వాత మధ్యలో కొంచెం సమయం విశ్రాంతి తీసుకుంటూ మళ్లీ సాధన చేసేవాడిని. అలా రాత్రి 10 గంటల వరకూ ప్రణాళికతో చదివేవాడిని. ఉదయం సమయంలో బోటనీ, జువాలజీకి పూర్తిగా కేటాయించాను. ఇతర సబ్జెక్టులకు మిగతా సమయం కేటాయించాను. అన్ని సబ్జెక్టులూ రోజూ కచ్చితంగా పునశ్చరణ చేసుకుంటూ ఉండేవాడిని. అదే నాకు జ్ఞాపకశక్తిని సైతం పెంచి.. పరీక్షలో ఉపయోగపడింది.

**నీట్ పరీక్షలో ఎక్కువగా చేసే పొరపాట్లు ఏమిటి?**

పరీక్ష కేంద్రంలోకి వచ్చాక.. ఎక్కువ మంది చేసే పొరపాటు ప్రశ్నను పూర్తిగా చదవకపోవడం. దీనివల్ల సమానార్థం వచ్చే జవాబులను తప్పుగా టిక్ పెడుతుంటారు. అందుకే ఆఖరిలో ఉన్న ఫుల్‌స్టాప్ వరకూ ప్రశ్నను తప్పనిసరిగా చదవాలి. ఆ తర్వాతే సమాధానం కోసం వెతకాలి. కానీ.. ఆందోళనతో చాలా మంది తప్పటడుగు వేస్తుంటారు. సబ్జెక్టులకు సైతం కచ్చితంగా కొంత సమయం కేటాయించుకోవాలి.

నీట్‌లో 180 బిట్స్‌లో 90 బయాలజీ ఉంటాయి. వీటిని 40 నిమిషాల్లో పూర్తిచేయాలి. సబ్జెక్ట్‌పై పూర్తి పట్టు సాధిస్తే.. ఇది పెద్ద కష్టం కాదు. ప్రశ్న చదవగానే.. సమాధానం మనకు వెంటనే స్ఫురించేంత పక్కాగా బోటనీ, జువాలజీపై పట్టు ఉండాలి. అప్పుడే.. మిగతా వాటికి సమయం సరిపోతుంది. కానీ.. చాలా మంది బయాలజీ దగ్గరే అధిక సమయం తీసుకుంటూ ఉంటారు. దీంతో ఫిజిక్స్, కెమిస్ట్రీ దగ్గరకొచ్చేసరికి ఆందోళన పెరిగిపోతూ ఉంటుంది. వీటికి ఆలోచించేందుకు సమయం కావాలి. అందుకే.. ముందుగానే దీనిపై పక్కాగా సాధన చేయాలి.



**వేటి ఆధారంగా సాధన చేయొచ్చు?**

గతంలో జరిగిన నీట్ పరీక్షల ప్రశ్నపత్రాలను సైతం క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. వాటి ఆధారంగా ఎలాంటి ప్రశ్నలు వస్తాయనే అంశంపై పూర్తి అవగాహన వస్తుంది. వాటిలో ఏ మోడల్‌లో ప్రశ్నలు వచ్చాయనేది బాగా గమనించాలి. అదే మోడల్‌లో ప్రశ్నపత్రం వస్తుంది కనుక.. ఆ దిశగానే కసరత్తు చేస్తే మంచి ఫలితాలను సాధించేందుకు వీలుంటుంది.

**ర్యాంకులపరంగా ఏ అంచనా ఉంది?**

ప్రస్తుతం వచ్చిన ఎనిమిది కంటే ఇంకొంచెం మంచి ర్యాంకే వస్తుందని భావించాను. కానీ.. కెమిస్ట్రీలో ఒక ప్రశ్న తప్పుగా రావడం నా స్కోరింగ్‌ను తగ్గించింది. అయినా..మంచి ర్యాంకే రావడంతో కృషికి తగ్గ ఫలితం వచ్చిందని ఆనందంగా ఉంది.

**- ఎం.జగదీష్‌కుమార్,** ఈనాడు అమరావతి

---

# కస్టమర్ సర్వీస్‌లో..

## తాజా ఇంటర్న్‌షిప్స్

**ఆపరేషన్స్**
సంస్థ: Uber
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.15,000
లింకు: internshala.com/i/12594
గడువు: జులై 16, 2018
అర్హులు: ఆంగ్లభాషా నైపుణ్యాలున్నవారు.

**బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)**
సంస్థ: MobiKwik
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.10,000
లింకు: internshala.com/i/12595
గడువు: జులై 16, 2018
అర్హులు: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

**కంటెంట్ రైటింగ్**
సంస్థ: Autozhop India
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.5000- రూ.8000
లింకు: internshala.com/i/12596
గడువు: జులై 18, 2018
అర్హులు: ఆంగ్లభాషా నైపుణ్యాలు ఉన్నవారు.

**కస్టమర్ సర్వీస్**
సంస్థ: Seminole Tech
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.12,000-రూ.20,000
లింకు: internshala.com/i/12597
గడువు: జులై 18, 2018
అర్హులు: ఆంగ్లం, హిందీ భాషా నైపుణ్యాలు ఉన్నవారు.

---

## లైబ్రరీ



కాంపిటీటివ్ ఎగ్జామ్స్, అకడమిక్, ప్రవేశపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఇటీవల మార్కెట్‌లోకి విడుదలైన పుస్తకాల వివరాలు.

### ఎస్ఐ, కానిస్టేబుల్స్

1) అరిథ్‌మెటిక్ అండ్ ప్యూర్ మ్యాథ్స్ (మెయిన్స్ కోసం - రెండు వాల్యూమ్‌లు), వాల్యూమ్-1 **పేజీలు:** 400, **ధర:** రూ. 300; వాల్యూమ్-2 **పేజీలు:** 348, **ధర:** రూ. 261 2) సబ్‌ఇన్‌స్పెక్టర్స్ పేపర్-1 టాప్ 10 మోడల్ పేపర్స్, **పేజీలు:** 240, **ధర:** రూ. 179 3) జనరల్ స్టడీస్ పాలిటీ బిట్‌బ్యాంక్, **పేజీలు:** 224, **ధర:** రూ. 169 4) ఇంగ్లిష్ గ్రామర్ మెగామెటీరియల్, **పేజీలు:** 304, **ధర:** రూ. 229; 5) తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఆవిర్భావం (1948-2014) బిట్ బ్యాంక్; పేజీలు: 560, **ధర:** రూ. 419. 6) తెలంగాణ జాగ్రఫీ బిట్ బ్యాంక్; పేజీలు: 368, ధర రూ. 279. **ప్రచురణ:** పీఆర్ పబ్లికేషన్స్

